
జూలై 2010 సంచిక 3 సంపుటి 4

శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY
For Private Circulation Only

# మాస్టర్ 84వ సంవత్సరంలో




అసలు మాస్టర్ ఏమిటి! అన్నది ఖచ్చితంగా చెప్పటం చాలా కష్టం కాబట్టి కొన్ని వ్యక్తం కాని భావాలు చెప్పవలసి ఉన్నాయి. మాస్టారి ఆరోగ్యం ఇదివరకున్నట్లుగా లేదు. చాలా జాగ్రత్తగా ఆయన తన శక్తిని కాపాడుకుంటూ, పనుల మధ్యలో విశ్రాంతి తీసుకుంటూ, తన సమయాన్నీ, ఓపికనీ ప్రాధాన్యతలివ్వవలసిన వాటికిస్తూ,అసలు ఒత్తిడి కనిపించనివ్వకుండా పనిచేస్తున్నారు. రోజంతా అయ్యేసరికి అసలు చెయ్యవలసిన పనుల్లో ఇక బకాయిలుండవు, ఏరోజు వచ్చే ఇ–మెయిల్‌కు ఆ రోజే సమాధానాలిచ్చే విధానం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది, అది నియంత్రణకు సంబంధించిన ఇ–మెయిల్ కావచ్చు లేక దుఃఖంలో ఉన్న అభ్యాసి ఇ–మెయిల్ కావచ్చు.

మాస్టరు బోలెడు రకాల వైద్యాలను, చికిత్సలనూ అందుకుంటూ ఉన్నారు – ఒక్కోసారి కేవలం వైద్యం చేసేవారిని తృప్తిపరచటానికే వైద్యం అందుకుంటున్నట్లుగా అనిపిస్తుంది. పగలుండే వెలుతురు కళ్ళల్లో పడుతూంటే ఆయన భరించలేక పోతున్నారు, అందుకే ఆయన నల్ల కళ్ళజోడును పెట్టుకుంటున్నారు. సో॥ సత్బీర్, మాస్టారి మనుమడు భార్గవ్ ఇ–మెయిళ్ళకు సమాధానమివ్వటానికి ఆయనకు సహకరిస్తూంటారు. ఆయన కంటి చూపు సరిగ్గా లేకపోయినప్పటికీ ఆయన అంతర్–ఇంద్రియాలు పూర్వం ఉన్నట్లుగానే అద్భుతంగా పనిచేస్తున్నట్లనిపిస్తుంది. వ్యక్తులను చూసి గుర్తుపట్టడం కంటే కూడా ఆయన వారి ఉనికిని బట్టి గుర్తిస్తున్నారు.

మాస్టరు తీసుకునే ఆహారం చాలా స్వల్పమైపోయింది. ఎందుకంటే ఆయనకు చాలా రకాల ఆహారాలు నిషిద్ధమైపోయాయి. కాని ఆయన భోజనానికి ఒక చక్రవర్తిలా కూర్చుంటారు, కొంతమంది అభ్యాసీలను తనతో టేబుల్‌పై ఎప్పుడూ కూర్చోబెట్టు కుంటారు. నిశ్శబ్దంగా భోంచేస్తారు (బహుశా అక్కడున్నవారిపై పనిచేస్తూంటారేమో), ఒక్కోసారి మంచి జీవంతో ఉన్న సంభాషణలుంటాయి. అర్థంతో కూడిన హాస్యం ఉంటుంది. ఎవరైనా రెచ్చగొడితే చతురమైన సమాధానంతో నోళ్ళు మూయిస్తారు కూడా.

మాస్టర్ నడవటం చాలా అరుదైపోయింది, గదిలోనే వాకరుతో నడుస్తూండటం వల్ల వ్యాయామం గదిలోనే అయిపోతోంది. ఆయనకు భౌతికశక్తి తగ్గినప్పుడల్లా ఉత్తేజపరచటానికి, డా॥ మోహన్ సెల్వన్ను పిలిపిస్తారు, ఆయన తన అద్భుత యంత్రంతో ఉత్తేజపరుస్తూంటారు. మాస్టర్ అప్పుడప్పుడు సహజ్ మెడికల్ సెంటర్‌లో దంత వైద్యులతో కూడా సమయాన్ని గడుపుతూంటారు. ఆయన ఆరోగ్య సమస్యలను పెద్దగా చెప్పుకోరు. ఆయన తన బాధలతో పోరాడే సమయంలోనే మరీ ఎక్కువగా హాస్యధోరణితో ఉంటారు.

మిషన్ చాలా విపరీతంగా ఎదగటం వల్ల, దానికి అధ్యక్షునిగా ఉండటం వల్ల వారి పనీ, బాధ్యత రెండూ మరిన్నింతలు పెరిగిపోయాయి. ఆయన్ను కలవాలని పరితపించే వారిని గోల్ఫ్ కార్ట్‌లో వెళ్ళి అందరినీ కలిసి, పలుకరించి వస్తూంటారు. మాస్టర్ మనప్పాక్కంలోనూ, తిరుప్పూర్‌లోనూ, కోల్కతాలోనూ బస చేసి ఉన్నప్పుడు వివిధ కేంద్రాలనుండి అభ్యాసీలను వచ్చి కలవవచ్చుని ప్రోత్సహించడం జరుగుతోంది. పెద్ద పెద్ద అభ్యాసీల సమూహాలతో కూడి ఉండటానికి ఆయన ఇష్టపడుతున్నారు, వారికి తరచు సత్సంగ్‌లు నిర్వహించటానికి ఆయనకు సంతోషాన్ని కలిగిస్తోంది. మాస్టర్ సృష్టించిన ఒమేగా స్కూలు, సత్కోల్ ఆశ్రమం, క్రెస్ట్‌లు, రిట్రీట్ కేంద్రాలు, ఇవన్నీ వారి దృష్టికోసం ఎదురుతెన్నులు చూస్తున్నాయి, మిగిలిన ముఖ్య ఆశ్రమాలూ, కేంద్రాల్లాగే. భౌతికంగా చాలా ఇబ్బందులు పడుతున్నా ఈ ప్రదేశాలన్నిటినీ ఏదో విధంగా సందర్శించగలుగుతున్నారు. అయితే విమానాల్లో దూరప్రయాణాల్లో కూర్చోలేక పోవడం వల్ల విదేశాలకు వెళ్ళడం మాత్రం మానుకున్నారు. భారతదేశంలో కూడా సాధ్యమైనంతవరకూ రోడ్డు ప్రయాణాన్నే కోరుకుంటున్నారు.

మాస్టర్ పిల్లలపై ప్రత్యేకమైన దృష్టిని సారిస్తూ ఉంటారు, వాళ్ళు ఒమేగా స్కూలు పిల్లలు కావచ్చు, లేక అభ్యాసీలై తల్లిదండ్రులతో వచ్చిన పిల్లలు కావచ్చు. వాళ్ళతో ఆగి మాట్లాడతారు. నామకరణాలు చేస్తారు, కొంచెం పెద్ద పిల్లలైతే జోకులేస్తారు, కొంతమందిని తన చేతి కర్ర అంచుతో తలమీద కొడుతూంటారు. సహజ మార్గ పద్ధతిలో గత పాతిక సంవత్సరాలుగా మాస్టర్ దయతో సుమారు రెండు వేలకు పైగా వివాహాలు జరిపించటం వల్ల ఒక క్రొత్త తరం అప్పుడే కనపడుతూ ఉంది.

మాస్టరు చాలా చురుకుగా, అందరినీ నవ్విస్తూ, యవ్వన స్ఫూర్తితో, ఎప్పటిలాగే తన అద్భుతమైన జ్ఞాపకశక్తితో ఉన్నారు. ఆయన గడ్డం పెంచారు కాని బాబూజీ గడ్డం కంటే చిన్నది. మొదట్లో మాలో కొంతమందికి ఇబ్బంది కలిగింది కాని ఇప్పుడు, ఆయన ఇదివరకున్నట్లుగానే చాలా మనోహరంగా కనపడుతున్నారు. చాలా కాలం క్రితం మాస్టర్ నాతో అన్నారు – నీలో కొన్ని శ్రీకృష్ణుడి అంశలున్నాయి, నీకు తొంభై సంవత్సరాలు వచ్చినా కూడా అందంగానే ఉంటావు అని వాళ్ళ అత్తయ్య ఒకరు అంటూండేవారట మాస్టర్ గురించి. నిజంగానే షేక్స్పియర్ వ్యక్తం చేసినట్లు చెప్తే, "వయసు క్షీణించదు, ఆచరణ పాతబడదు నీ అనంతమైన వైవిధ్యం అటువంటిది."

– సో॥ ఎ.పి. దురై







## మాస్టర్ జీవితంలో ఒక రోజు

*మాస్టర్ మనుమరాలైన మాధురి తాను అతి సమీపంగా చూసి గమనించిన మాస్టరుగారి దినచర్య*










ఒక మోస్తరు రోజున, **ఉ.4:30గం॥లకు** రాత్రి కలత నిద్ర నుండి తెల్లవారు ఝామునే లేచిపోతారు. తన ఉదయం ధ్యానానికి చాలా త్వరగా సిద్ధమైపోయి, వెంటనే ధ్యానం ప్రారంభించేస్తారు.

**ఉ.5:30గం॥లకు** – ధ్యానం పూర్తిచేసుకున్న తరువాత కాఫీ కోసం వరండాలోకి వచ్చి, ఉదయాన్నే వీచే చల్లని గాలిని ఆనందిస్తూ కూర్చుంటారు. అభ్యాసీలు కూడా అప్పటికే లేచి తయారైపోయి ఈ క్షణాలకోసం ఎదురు చూస్తుంటారు. మెల్లమెల్లగా ఒక్కొక్కరూ లోపలికి ప్రవేశిస్తూంటారు. వాళ్ళ పలకరింపుకు స్పందిస్తూ ప్రక్కనే కూర్చోనిస్తారు.

**ఉ.6:15 గం॥లకు** – ఈ సమయానికి ఆయన కాఫీ త్రాగటం అయిపోతుంది, దాని తరువాత తన కార్యాలయంలోకి ఆ రోజు పనికి ఉపక్రమిస్తారు. ఆయనకు వచ్చిన ఇ–మెయిల్స్‌తో పని ప్రారంభించి అవిశ్రాంతంగా అన్నిటికీ సమాధానా లిస్తారు.

**ఉ.7:00గం॥లకు** – వివిధ కేంద్రాలకోసం ఇద్దరు ప్రిఫెక్టులను తయారుచేసే పనిలో నిమగ్నమవుతారు. ఈ పని పూర్తయిన తరువాత ఎనిమిదవుతుంది. ఇది అల్పాహార సమయం.

**ఉ.8:30గం॥లకు** – మాస్టర్ అల్పాహారం పూర్తి చేసిన తరువాత తన గదిలోకి వెడతారు. వెళ్ళి అక్కడున్న అభ్యాసీలను కలుస్తారు. ముఖ్యంగా క్రొత్తగా పెళ్ళయిన వాళ్ళని, పుట్టినరోజైన వ్యక్తులనీ, దూరం నుండి చూడటానికి వచ్చిన పిల్లలనూ తప్పక కలవటానికి ప్రయత్నిస్తారు. ఆ తరువాత మరల తన కార్యాలయంలోకి వెళ్ళిపోతారు. అక్కడున్న వారందరికీ 9 గం॥లకు సిట్టింగిస్తానని వాగ్దానం చేసి వెడతారు.

**ఉ.10:00గం॥లకు** – సిట్టింగ్ అయిపోయిన తరువాత మళ్ళీ తన కార్యాలయంలోకి వెళ్ళి, కేంద్రాల నియంత్రణకు సంబంధించిన విషయాలు, ఆర్థిక విషయాలు, క్రొత్త ఆశ్రమాలు, నిర్మాణాలూ ఇత్యాదివన్నిటి విషయాలూ పరిశీలించిన తరువాత కొంతమంది కార్య నిర్వాహకులను కలుస్తారు.

**ఉ.11:30 గం॥లకు** – ఒక గంటసేపు, భోజన సమయం అయ్యేవరకూ తన కంప్యూటర్‌పై రష్యన్ పాఠాలు నేర్చుకోటానికి గడుపుతారు.

**మ.12:30గం॥లకు** – యాదృచ్ఛికంగా ముగ్గురు రష్యన్లను భోజనానికి ఆహ్వానిస్తారు. వారితో కలిసి భోజనం చేస్తారు. వారి సహవాసంలో భాషను సాధన చేస్తూ ఆనందిస్తూంటారు.

**మ.1:30గం॥లకు** – మాస్టర్ ఈ సమయంలో చిన్న చిన్న డాక్యుమెంటరీ సినిమాలు చూస్తారు. సాధారణంగా అవి జంతువుల జీవితాలకు సంబంధించినవై ఉంటాయి.

**మ.2:30గం॥లకు** – తన పడకగదిలోకి, మధ్యాహ్న విశ్రాంతి కోసం వెడతారు. ఒక అరగంటసేపు పుస్తకం చదివి పడుకుంటారు.

**సా.5:00గం॥లకు** – అప్పటికి నిద్రలేచి, శ్వాసకు సంబంధించిన వ్యాయామాలు పూర్తి చేసుకుని కాఫీ కోసం తయారై ఉంటారు. ఆ తరువాత గోల్ఫ్ కార్ట్‌లో మనపాక్కం ఆశ్రమం అంతా తిరిగి, దారిలో అందరినీ పలకరిస్తూ, అక్కడ నిర్మాణంలో ఉన్న ఆడిటోరియంను పరిశీలించి వస్తారు. వస్తూ వస్తూ క్యాంటీన్‌లో తన చుట్టూ ఉన్న వారితో కొంచెం ఏదైనా స్నాక్స్ తిని వస్తారు.

**సా.5:30గం॥లకు** – మాస్టర్ బయట తోటలో కూర్చొని షాజహాన్‌పూర్‌లో బాబూజీతో జరిగిన విశేషాలను చెప్తూంటారు. ఆ తరువాత 45 నిమిషాలు సిట్టింగ్ ఇచ్చి తిరిగి తన సాయంకాలం చెయ్యవలసిన పని చెయ్యటం కోసం తమ కార్యాలయంలోకి వెళ్ళిపోతారు.

**రా.7:30గం॥లకు** – ఆయనకు వచ్చిన అన్ని ఇ–మెయిల్స్‌కు సమాధానాలిచ్చిన తరువాత, తన డైరీ వ్రాయడం పూర్తి చేసుకుని రాత్రి భోజనానికి సిద్ధమవుతారు.

**రా.8:30గం॥లకు** – ఇది సినిమా చూసే సమయం. తాను ఎంపిక చేసిన సినిమాయో లేక ఎవరైనా అభ్యాసి తెచ్చిన సినిమానో అందరితో చూస్తారు.

**రా.10:30గం॥లకు** – రోజంతా అలసిపోయిన తరువాత చాలా అవసరమైన మంచి రాత్రి నిద్రకు ఉపక్రమిస్తారు.





## మాస్టర్ తిరుప్పూరులో

మాస్టర్ ఏప్రిల్ 16న తిరుప్పూరులోని డైమండ్ జుబిలీ పార్క్ ఆశ్రమానికి వెళ్ళారు. 18వ తేదీ ఆదివారం ఉదయం 7:30గంιలకు సత్సంగ్ నిర్వహించారు. అక్కడ 3000 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సాయంత్రం చెట్టిపాలయంలోని యోగాశ్రమాన్ని సందర్శించారు. అక్కడ మాస్టర్ కాటేజిని, ఆశ్రమాన్నీ నిర్వహించే విధానాన్ని కొనియాడారు. అక్కడ కొంతసేపు గడిపి మరల డి.జె. పార్క్ తిరిగి వచ్చేసారు.

ఏప్రిల్ 19వ తేదీ సాయంకాలం, తిరుప్పూర్‌కు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న కంగేయం ఆశ్రమానికి వెళ్ళారు. అక్కడ అందమైన వాతావరణంలో, వేపచెట్టు క్రింద నీడలో, ఆశ్రమం బయట, మాస్టర్ అభ్యాసీలకు ఒక సిట్టింగ్ ఇచ్చారు. ఈ సత్సంగంలో సుమారు 300 మంది అభ్యాసీలు చుట్టుప్రక్కల ఊళ్ళల్లో నుండి వచ్చి పాల్గొన్నారు.

ఏప్రిల్ 23న ఆశ్రమంలో సమావేశమైన 3000 మంది అభ్యాసీలకు మాస్టర్ సత్సంగం నిర్వహించారు. ప్రతిరోజూ సాయంకాలం తోటలో అక్కడి ప్రకృతిని వీచే గాలిని ఆనందిస్తూ గడిపేవారు.

బాబూజీ జన్మదినోత్సవాలకు సన్నాహాలు అక్కడ మాస్టర్ ఉండగానే అవుతూ ఉండేవి. ఇతర కేంద్రాల నుండి వచ్చిన ఎంతోమంది వాలంటీర్లు ఉత్సవాలకోసం ఆ ప్రదేశాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. 15000 మంది అభ్యాసీలు కూర్చోగలిగే విశాలమైన మెడిటేషన్ హాలును నిర్మించారు.

పూజ్య బాబూజీ జన్మ దినోత్సవాలు ఏప్రిల్ 29 నుండి మే 1 వరకూ ప్రశాంతమైన వాతావరణంలో ముగిసాయి. డి.జె. పార్క్ చాలా వైభవంగా కనపడింది. మెడిటేషన్ హాలును, దానిలోని మాస్టర్‌గారి వేదికను పూలతో అందంగా అలంకరించారు. అక్కడ సమావేశమైన 9000 మంది అభ్యాసీలకు మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు. సత్సంగ్ తరువాత పుస్తకాలను, సి.డి.లను, డి.వి.డి.లను విడుదల చేశారు.

30వ తేదీ సాయంకాలం మాస్టర్ 5:15కు సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత పూణె కేంద్రం (మహారాష్ట్ర) అభ్యాసీలతో, మాస్టరుగారు తమ వంక చూడాలనే అభ్యాసీల అపేక్షను గురించి చర్చించారు. మాస్టర్‌తో ఉన్నప్పుడు అహంతో ఉండరాదని, మాస్టర్ వద్ద నుండి ఏమీ ఆశించరాదని మాస్టర్ వివరణఇచ్చారు.

5వ తేదీన మాస్టర్ కోయంబత్తూర్ ఆశ్రమానికి బయల్దేరారు. అక్కడ ఉదయం 9 గంιలకు సత్సంగ్ నిర్వహించారు. 1000 మందికి పైగా అభ్యాసీలు సత్సంగ్‌లో పాల్గొన్నారు.

సాయంకాలం ఆయన కోయంబత్తూర్ నుండి మాలాప్పూఝా బయల్దేరారు. మాలాప్పూఝాలో వాతావరణం వేడిగానూ, తేమతోనూ ఉంది. మాస్టర్ అక్కడి రిట్రీట్ కేంద్రానికి విచ్చేసారు. అక్కడ ఆ రాత్రికి ఉండి మరునాడు బ్రేక్‌ఫాస్ట్ అయిన తరువాత బయల్దేరాలనుకున్నారు. కాని అక్కడ ఏనుగుల బీభత్సం వల్ల రోడ్లకు అవరోధాలు ఏర్పడి ట్రాఫిక్ స్తంభించిపోవడం వల్ల మాస్టర్ బసను పొడిగించవలసి వచ్చింది. నా బాస్, (బాబూజీ) నేనిక్కడ ఉండాలంటున్నారు అన్నారు మాస్టర్.

మే 7వ తేదీన మాస్టర్ తిరుప్పూర్ తిరిగి వచ్చారు. ఆదివారం 9వ తేదీ ఉదయం మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు. దానిలో అక్కడ డి.జె. పార్క్‌లో ఉన్న 1500 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

మే 10వ తేదీన వివిధ కేంద్రాల అభ్యాసీలు ఇక్కడ తిరుప్పూరులో వచ్చి తనను కలవటానికి ఆహ్వానించాలని నిశ్చయించారు. అలాగే రాజపాళయం, శ్రీవిల్లిపుత్తూర్, హైదరాబాదు కేంద్రాలనుండి, మదురై జోన్‌లోని అన్ని కేంద్రాల అభ్యాసీలను ఆహ్వానించటం జరిగింది. అభ్యాసీలందరూ మే 11 నుండి డి.జె. పార్క్ రావడం మొదలుపెట్టారు.

మే 11 నుండి 16 వరకు మాస్టర్ ఉదయం 6:30 గంιలకు సత్సంగాలు నిర్వహించారు. ఈ సమయంలో వివిధ కేంద్రాలనుండి 1500 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. మే 16వ తేదీ సాయంత్రం సత్సంగం తరువాత గత కొన్ని రోజులుగా ఉన్న అభ్యాసీలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ఆ కార్యక్రమాన్ని ఒక ప్రసంగంతో ముగించారు. ఆ ప్రసంగంలో ప్రాణాహుతి ద్వారా అందిస్తున్న ఈ సంపదను జాగ్రత్తగా హృదయాల్లో నిత్యం చెయ్యవల్సిన సాధన ద్వారా, దశ నియమాల పాలన ద్వారా పదిలపరచుకొమ్మని, అభ్యాసీలను అభ్యర్థించారు. ప్రసంగం చివరిలో ఇక ఇటువంటి కార్యక్రమాలు (మాస్టర్‌తో సత్సంగాలు ఎడతెగకుండా) భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, అభ్యాసీలందరూ మరింత ఎక్కువగా అందుకునేలా తయారయి రావాలని ఆశీర్వదించారు.

తిరుప్పూరులో ఒక నెల రోజుల బస తరువాత 19వ తారీఖున మధ్యాహ్నం కోయంబత్తూర్ బయలుదేరి వెళ్ళి అక్కడ ఒక అభ్యాసి ఇంట్లో బసచేసి, ఆ మరునాడు ఉదయం సత్సంగం నిర్వహించారు.

Malampuzha




శ్రీ రామ చంద్ర మిషన్®


Coimbatore


With LMOIS Students


Chennai

**తిరిగి చెన్నైలో**

మే 20, ఉదయం 11:30 గం॥లకు మాస్టర్ చెన్నై చేరుకున్నారు. ఆ తరువాతి మూడు వారాల్లోనూ మాస్టర్ గాయత్రి, మనపాక్కం ఆశ్రమం మధ్య అటూ–ఇటూ తిరుగుతూనే ఉన్నారు. చాలాకాలం తరువాత ఆదివారం ఉదయం మాస్టర్ ద్వారా సత్సంగ్ అందుకోవటం చెన్నై అభ్యాసీలను ఆనందంలో ముంచెత్తినట్లయింది. వారింట్లో ఉన్న సమయంలో అక్కడున్న వారితో కలిసి ప్రశాంతమైన చల్లని సాయంత్రాలను మరీనా సముద్రతీరాన గడపటానికి వెళ్ళేవారు.

లాలాజీ మెమోరియల్ ఒమేగా ఇంటర్నేషనల్ స్కూల్లోని 10వ తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలతో ఉత్తీర్ణులయ్యారు. స్కూలుకు నూటికి నూరుశాతం ఫలితాలు వచ్చాయి ఈ సంవత్సరం కూడా. విద్యార్థులు చూపించిన ఫలితాల దృష్ట్యా, వారిని అభినందించటానికి మాస్టర్ మే 28వ తేదీన ఒమేగా స్కూలును సందర్శించారు. ఆ రోజు సాయంత్రం అంతా ఆనందంతోనూ, మనసులన్నీ తేలికతనంతోనూ ఉండి సంభాషణలు కూడా నీళ్ళప్రవాహంలో గలగలా సాగాయి. ఆయన చుట్టూ ఉన్న విద్యార్థులను సంబోధిస్తూ జీవితాన్ని సరిగ్గా వినియోగించు కోవలసిన అవసరాన్ని గూర్చి వివరించారు మాస్టర్ – నేనెప్పుడూ తరగతిలో ఫస్టు రావద్దని చెప్తూంటాను. ఎప్పుడూ ఫస్టు వచ్చారంటే మీ నుండి ఎక్కువగా ఆశించటం మొదలుపెడతారు. మేము చదువుకునే రోజుల్లో మాకు ర్యాంకులుండేవి కావు. విషయాన్ని గురించి సరైన జ్ఞానం ఉందా, లేదా అన్నదే చూసేవారు. జీవితం సంపూర్ణంగా జీవించవలసిన అవసరం గురించి వివరిస్తూ కేవలం పాఠ్యాంశాలకీ, కెరీర్‌కీ ప్రాముఖ్యతనివ్వడం గాకుండగా, ఔదార్యానికీ, ఆరోగ్యకరమైన బాంధవ్యాలకీ, సత్ప్రవర్తనకీ, సర్వవిధాలా ఆనందంగా ఉండటానికి కూడా తగిన ప్రాధాన్యత నివ్వాలని అన్నారు.

మాస్టర్ జూన్ 6వ తేదీన సత్సంగ్ తరువాత ఎనిమిది వివాహాలు సహజ మార్గ పద్ధతిలో జరిపించారు. ఆ తరువాత కొంతసేపు అభ్యాసీలతో ముఖాముఖి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ నుండి 150 మంది అభ్యాసీలు 7వ తేదీన మాస్టర్‌గారితో కొన్ని రోజులు గడుపుదామని వచ్చారు. తన దినచర్యకు మార్పుగా సాయంత్రం భోజనం అభ్యాసీలందరితో రుచి కెఫేలో (ఆశ్రమ క్యాంటీన్లో) కూర్చొని చేశారు. ఆ సాయంత్రం అంతా క్రమశిక్షణతో అభ్యాసీలు మాస్టరుకు ఇవ్వవలసిన సౌకర్యాన్ని గౌరవిస్తూ, అలాగే అంతరంగంలో ఆయనతో కూడి ఉంటూ గడిచిపోయింది. అదే క్రమశిక్షణ మాస్టర్ ఇంటినుండి ఆశ్రమానికి వచ్చినపుడు కనిపించింది. 1200 మంది అభ్యాసీలు దక్షిణఆంధ్రప్రదేశ్ నుండి వచ్చి పద్ధతిగా ఆశ్రమం అంతా చుట్టూ నిలబడి స్వాగతం పలికారు. సాయంకాలం మాస్టర్ ఆశ్రమంలో తిరుగుతూన్నప్పుడు అక్కడ జరుగుతున్న ఆడిటోరియం నిర్మాణం పనులపై దృష్టి పెట్టారు. ఆ తరువాత మూడు రోజుల్లోనూ మాస్టర్ రోజూ సత్సంగ్, అంతదూరం నుండి వచ్చిన అభ్యాసీల ఉన్నతి కోసం నిర్వహించారు.

మాస్టర్ 12వ తారీఖున ఆంధ్రప్రదేశ్ నుండి 60 మంది అభ్యాసీలను తన ఇంటిదగ్గర కలిసారు. వారి ప్రశ్నలన్నిటికీ సమాధానాలు చెప్పి, భోజనం తరువాత వీడ్కోలు చెప్పారు. 13వ తేదీన ఉదయం 7:30 గం॥ల సత్సంగ్‌కు సుమారు 5000 మంది అభ్యాసీలు హాజరయ్యారు. ఆ తరువాత రెండు జంటలకు వివాహం జరిపించారు. అభ్యాసీలతో మామూలుగా సంభాషిస్తూండగా మాస్టర్ దివ్య చైతన్యం గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు, "ప్రతి ఒక్క అభ్యాసికి ధ్యానంలో ఒక్కొక్క విధమైన అనుభూతి కలుగుతుంది. అవన్నీ కూడా సరైన అనుభూతులే. ఎందుకంటే దివ్యత్వం మనందరితోనూ ప్రత్యేకమైన అనుబంధం ఏర్పరచుకునే విధంగా మనతో శృతి కలపటానికి ప్రయత్నిస్తుంది. ఇలా అన్ని జీవులూ దివ్యత్వంతో ప్రతిధ్వనించినప్పుడే, ట్యూనింగ్ ఫోర్క్ వీణతీగతో పరిపూర్ణమైన సమశృతిలో ప్రతిధ్వనించినట్లు ప్రతిధ్వనిస్తేనే నిజమైన దివ్యత్వాన్ని మనం సాధించినట్లవుతుంది." అక్కడున్న వారందరూ ఆ సంభాషణలో నిమగ్నులైపోయారు. ఆ తరువాత అక్కడున్న వారందరికీ సిట్టింగ్ ఇచ్చారు.

**నూతన బాధ్యతలు**

| | |
|---|---|
| సో॥ కె.టి. మంజునాథ్ | డైరెక్టర్, రిట్రీట్ సెంటర్, పన్వెట్, పూణే. |
| సో॥ డా॥ ఎ. పెరుమాళ్ | డైరెక్టర్, క్రెస్ట్, బెంగుళూరు |

**జోన్-ఇన్-ఛార్జ్**

| | |
|---|---|
| సో॥ శేషాద్రి వెంకటాద్రి | కర్ణాటక, సౌత్. |
| సో॥ టి.వి. విశ్వనాథరావు | తమిళనాడు, సౌత్. |
| సో॥ మనోజ్ తివారీ | బీహార్, ఝార్ఖండ్ |
| సో॥ ఎస్. ప్రకాష్ | తమిళనాడు, నార్త్ |

**సెంటర్ ఇన్-ఛార్జ్**

| | |
|---|---|
| సో॥ ప్రభాకర్ రావూరి | బెంగుళూరు |
| సో॥ శేఖర్‌రాయ్ | భువనేశ్వర్ |

**రీజనల్-ఇన్-ఛార్జ్‌లు**

| | |
|---|---|
| సో॥ ప్రసన్న కృష్ణ | ఓషానియా |
| సో॥ ఎన్.ఎస్. నాగరాజ | యూరోప్ |
| సో॥ శరత్ హెగ్డే | ఆఫ్రికా ఖండం, ఇండియన్ ఓషన్ ద్వీపాలు |
| సో॥ నితిన్ గోవిల్లా | ఫార్ ఈస్ట్ మరియు సౌత్ ఈస్ట్ ఆసియా |
| సో॥ వినోద్ మిశ్రా | చైనా |
| సో॥ విలియమ్ వేకాట్ | లాటిన్ అమెరికా మర్యు క్యారీబియన్ |
| సో॥ సంతోష్ శ్రీనివాసన్ | కెనడా మరియు యు.ఎస్.ఎ. |
| సో॥ శ్రీధర్ కాదంబి | పూర్వపు సి.ఐ.ఎస్. దేశాలు |
| సో॥ ఆశిష్ సింగ్ | సౌత్ ఆసియా |

(శ్రీలంక, భూటాన్, పాకిస్తాన్, నేపాల్ మరియు బంగ్లాదేశ్)

## గతంలోకి తొంగిచూచుట

**'ఇండియా ఇన్ ది వెస్ట్'** అనేది పుస్తకం పేరు. మాస్టర్ తన గురుదేవులైన బాబూజీ మహారాజ్‌తో 1972లో మొట్టమొదటిసారిగా విదేశ పర్యటనలో ఉన్నప్పుడు ఆయన చాలా జాగ్రత్తగా వ్రాసుకున్న విషయాలతో ప్రచురింపబడ్డ పుస్తకం. ఈ ప్రయాణం యొక్క దర్శనం మచ్చుకు ఇక్కడ పొందుపరచటమైనది.

**ఈజిప్ట్** – బాబూజీ షాజహాన్‌పూర్ విడిచి ఢిల్లీకి ఏప్రిల్ 16, 1972న బయల్దేరి వెళ్ళారు. ఏప్రిల్ 20వ తేదీన బొంబాయికి మన మాస్టర్‌ను తోడు తీసుకుని బయల్దేరి వెళ్ళారు. అక్కడి నుండి ఆ మరునాడు కైరోకు పయనమయ్యారు.

**ఇటలీ** – వాళ్ళు రోమ్‌లో 9 రోజులున్నారు. అక్కడ చాలామంది అభ్యాసీలను కలిసారు. వాళ్ళ ఇండ్లకు వెళ్ళారు. ఆసక్తి ఉన్నవారికి పరిచయాత్మక సిట్టింగులిచ్చారు. వాళ్ళ ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. క్రొత్త ప్రశిక్షకులను తయారుచేసారు. స్థానికంగా జరిగిన సమావేశాల్లో ఒక సమావేశంలో మన మాస్టర్ 'సహజ మార్గం దృష్ట్యా మతము – ఆధ్యాత్మికత' అనే అంశం మీద ప్రసంగించారు.

**ఫ్రాన్స్** 20 ఏప్రిల్ – నైస్, మర్సేల్లిస్, లీ బ్యూసెట్, ప్యారిస్‌లాంటి ఎన్నో ప్రదేశాలకు వారిద్దరూ వెళ్ళారు. ఒక సాయంత్రం బాబూజీ, ఒక ఫ్రెంచ్ పెద్ద మనిషితో లోతైన చర్చలో నిమగ్నమై ఉన్నారు. అతను కొన్ని ఏళ్ళ క్రితం టిబెట్‌లో ఒక లామా ఆశ్రమంలో ఉండేవాడట. అక్కడ తన మూడవ కన్ను తెరుచుకోటానికి నిర్దేశించిన శస్త్ర చికిత్సను చేయించుకున్నాడట. బాబూజీ ఆ పెద్దమనిషిని పరీక్షించి తను గమనించినది చెప్పమన్నారు. ఆప్పుడా పెద్ద మనిషి, బాబూజీ యొక్క మాస్టర్ ఎప్పుడూ బాబూజీ ప్రక్కనే ఉన్నట్లుగా గమనించినట్లు చెప్పాడు. బాబూజీ దీన్ని అంగీకరించారు. ఆ తరువాత ఈ వ్యక్తి బాబూజీకి ప్రాణాహుతినిచ్చాడు. దాన్ని కూడా అతను ప్రసారం చెయ్యగలడని ఒప్పుకున్నారు. బాబూజీ అతని నిజాయితీకి, తన మాస్టర్ పట్ల అతనికున్న శ్రద్ధకూ చాలా మెచ్చుకున్నారు. ఆ తరువాత చాలాసార్లు అతన్ని పదే పదే పొగుడుతూ ఉన్నారు.

**డెన్మార్క్** – బాబూజీ, మన మాస్టర్ కోపెన్‌హాగన్ చేరుకున్నారు. అక్కడ వారికి అభ్యాసీల ద్వారా ఘనమైన స్వాగతం లభించింది.

మే 12వ తేదీన డెన్మార్క్ రేడియోవారు బాబూజీతో ముఖాముఖి కార్యక్రమం చేసారు. దానిలో మన మాస్టర్ కూడా కొన్ని సమాధానాలను స్పష్టీకరించారు. చాలా మంది అభ్యాసీలు చాలా దేశాలనుండి బాబూజీని దర్శించుకోవడానికి డెన్మార్క్ వచ్చారు. కోపెన్ హాగన్‌లో స్థానిక వార్తాపత్రికల్లో ప్రకటనలూ, పబ్లిక్ మీటింగులూ చాలా నిర్వహించారు, సహజమార్గ పద్ధతిని పరిచయం చెయ్యటం కోసం. వాటిల్లో సుమారు 300 మంది హాజరయ్యారు.



## VBSE ట్రైనింగ్ వర్క్‌షాప్ - చెన్నై

చెన్నై బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో ఏప్రిల్ చివరి వారంలో దక్షిణ భారతదేశ అభ్యాసీలకు మూడు రోజుల వర్క్‌షాప్ ఒకటి జరిగింది. సుమారు 75 అభ్యాసీలు ఎంతో ఉత్సాహంతో హాజరవ్వగా వారిలో 12 మంది ఉపాధ్యాయులు, 3 మంది ప్రధానోపాధ్యాయులు ఉన్నారు LMOIS, SMRTI వారు కలసి తయారుచేసిన క్రొత్త పాఠ్యాంశాలపై చర్చ జరిగింది. పాల్గొన్నవారిని మాడ్యూల్స్‌పై, ఎసెస్మెంట్ షీట్లపై విద్యార్థులను, ఫీడ్‌బ్యాక్ ఫామ్స్‌ను తల్లిదండ్రులకు యిచ్చి వారి వారి అభిప్రాయాలను తెలుపవలసినదిగా కోరారు. పాల్గొన్నవారు తమ అభిప్రాయాలను తెలియజేయగా ఈ కార్యక్రమం అందరికీ సఫలమైన అనుభవాన్ని కలుగచేసింది.

పాఠ్యాంశాలు తయారవుతున్నాయి, త్వరలో ప్రాథమిక పాఠశాల పాఠ్యాంశాలు కూడా అందుబాటులో ఉంటాయని ఆశిస్తున్నాము.

## VBSE సమ్మర్ క్యాంప్, భోపాల్

భోపాల్ సెంటర్ 2010 మే నెల 8, 9 తేదీలలో రెండు రోజుల VBSE సమ్మర్ క్యాంప్ నిర్వహించగా నమోదయిన 76 మంది పిల్లలలో, అభ్యాసీలు కాని వారి పిల్లలు 26 మంది ఉన్నారు.

మొదటిరోజున, పిల్లలకు గులాబీలతో స్వాగతం పలికారు. 'నిన్ను నీవు వ్యక్తపరచుకో' అనే కార్యక్రమంలో పిల్లలు తమను తాము పరిచయం చేసుకున్నారు. పిల్లల్లో ఉండే మంచి–చెడు అలవాట్లను అనుకరిస్తూ ప్రదర్శించిన ఒక నాటికను పిల్లలు దీక్షగా చూసారు. భగవంతుని అస్తిత్వం గురించి, గురువును గురించి, మనలో ఉన్న భగవంతుని గురించి, చిన్న చిన్న కార్యక్రమాల ద్వారా తెలియజేయడం జరిగింది. పిల్లలు పడవ తయారీ, ఓరిగామి (కాగితం మడిచి వివిధ రకాలైన రూపాలు చెయ్యటం, జపాను కళ) వంటి పనులను ఆనందంగా చేపట్టారు.

రెండవ రోజున, పంచభూతాలను గూర్చి – గాలి, భూమి, అగ్ని, నీరు, ఆకాశం అనే విషయాలపై ప్రకృతితో సామీప్యత అంశంగా తీసుకుని, వీటిని వివరించడం జరిగింది. సమయనియంత్రణ, స్వచ్ఛమైన మనస్సు, తోలుబొమ్మలాట ప్రదర్శన ద్వారా విభిన్న పరిస్థితులలో ఎలా వ్యవహరించాలనేదాన్ని తెలియజేసారు. ఓరిగామి బొమ్మలు, విలువలపై లోదృష్టి, నీటిని వృథా చేయకుండా సంరక్షించటం ఎలా, అన్న విషయాలపై ప్రదర్శన, సోదరభావం, మరియు విభిన్న విషయాలలో మానవ విలువలను గుర్తించుట, అంశాలపై కార్యక్రమాలు జరిగాయి. ప్రతీ ఒక్కరూ పాల్గొనే విధంగా వారిని రూపకాలు, రైమ్స్, పాటలూ, సామూహిక గీతాలు మొదలైన వాటిని ప్రదర్శించవలసినదిగా కోరారు. ప్రతీ రోజూ రాత్రి పడుకునే ముందు, ఉదయాన్నే మిషన్ ప్రార్థనను చెయ్యమని కోరటం జరిగింది. సోదరులు ప్రభాకర్‌దాస్ (CIC) ఇచ్చిన వీడ్కోలు ఉపన్యాసంతోనూ, పిల్లలకు జ్ఞాపికలివ్వడంతోనూ ఈ క్యాంప్ ముగిసింది.



# VBSE కార్యక్రమాలు

**ముజఫ్ఫర్‌పూర్ సెంటర్** సమీపంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో ఏప్రిల్ 12 నుండి 17వ తేదీ వరకూ సహజ మార్గ పరిచయ కార్యక్రమాలు, VBSE కార్యక్రమాలూ అనేకం జరిగాయి. సో॥ ఆర్.ఎస్. చౌహాన్, డెహ్రాడూన్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మను చోప్రా, ఘజియాబాద్ నుండి సోదరి చంద్రకాంత, శ్రీమతి మధురోహిల్ల, కల్నల్ అనిల్‌కుమార్, ముజఫ్ఫర్‌పూర్ CIC సో॥ సంజీవ్ భారతీలు ఈ బృందంలో ఉన్నారు. ప్రభావపూర్వకంగా ఉండటానికి కళాశాల అధ్యాపకులతో, ఉపాధ్యాయులతో, ఆర్మీ వారితో ఈ బృంద సభ్యులు మాట్లాడారు.



ఏప్రిల్ 12న పాట్నాలో బీహార్, ఝార్ఖండ్‌ల ZIC సో॥ జి.యం. భట్నాగర్ సమక్షంలో ఒక కార్యక్రమంతో VBSE సదస్సులు ప్రారంభమయ్యాయి. బీహార్‌లోని పలు కేంద్రాలనుండి దాదాపు 50 మంది అభ్యాసీలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఏప్రిల్ 13న ఈ బృందం ముజఫ్ఫర్‌పూర్ కేంద్రానికి వెళ్ళి దయాళ్‌సింగ్ కాలేజ్‌లో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఏప్రిల్ 14న 151 INF Bn (TA) JAT ముజఫ్ఫర్‌పూర్‌లో జరిగిన ఓపెన్‌హౌస్‌లో సోదరి చంద్రకాంత, సోదరి మధురోహిల్ల VBSE ప్రాధాన్యతను ప్రదర్శనల సహాయంతో వివరించారు. 125 మందికి పైగా ఈ సదస్సుకు హాజరయ్యారు.

ఏప్రిల్ 15 హోలీ మిషన్ సీనియర్ సెకండరీ హైస్కూల్లో టీచర్లతో జరిపిన ముఖాముఖి కార్యక్రమం ఈ బృందానికి ఉత్సాహభరితంగా ప్రయోజనకారంగా జరిగింది. కల్నల్ అనిల్ రోహిల్లా విచ్చేసిన వారికి ఆధ్యాత్మికత అర్థాన్ని వివరించారు.

ఏప్రిల్ 16న VBSE సదస్సును మాలిఘాట్‌లోని DAV పబ్లిక్ స్కూల్లో నిర్వహించగా సుమారు 50 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ఏప్రిల్ 17న ఒక ఓపెన్ హౌస్ మధుబనిలో జరిగింది. ముజఫ్ఫర్‌పూర్‌కు దాదాపు 110 కి.మీ. దూరంలో మధుబని ఉంది. అక్కడ 60 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**జామ్‌నగర్ సెంటర్** మూడవసారి మే 15న, 5 నుండి 13 సం॥ల వయస్సు వారికి ఒక నెల రోజుల VBSE వర్క్‌షాప్‌ను ఏర్పాటుచేసింది. 50 మంది వర్క్‌షాప్‌కు హాజరుకాగా వారిలో 50 మంది ఎప్పుడూ వచ్చేవారున్నారు. గురువు, ప్రేమ, ప్రార్థన, క్రమశిక్షణ, వినయం వంటి అంశాలను వర్క్‌షాప్ చేపట్టింది. ప్రతిదినం ప్రార్థన అనంతరం పిల్లలను వారికి నచ్చిన ఆటలను ఆడుకోమనేవారు.

వర్క్‌షాప్ చివరిరోజున పాల్గొన్న వారి తల్లిదండ్రులను ముగింపు సమావేశానికి ధ్యానమందిరానికి ఆహ్వానించారు. పిల్లలచే తయారుచేయబడిన వివిధ కార్యక్రమాలను తిలకించడానికి దాదాపు 100 మంది విచ్చేసారు. అందానికీ, భద్రతకూ గుర్తుగా, పాల్గొన్నవారందరికీ గులాబీ మొక్కలను కానుకలుగా ఇచ్చారు. వర్క్‌షాప్‌కు హాజరయిన పిల్లలు టీవి చూడడం తగ్గించడాన్ని తల్లిదండ్రులు గమనించారు. ఉదయం, భోజనం తరువాత, నిద్రకు ముందు వారు ప్రార్థించడం కూడా నేర్చుకున్నారు.

మధ్యప్రదేశ్‌లోని **విదిశ** కేంద్రంవారు మే 2010, 15 నుండి 16 వరకూ రెండు రోజుల VBSE సమ్మర్ క్యాంపును ఏర్పాటుచేశారు. మొదటి రోజున భగవంతుడు – గురువు, వినమ్రతగా ఉండటం, ఇతరులను గౌరవించటం అనే అంశాలను ఎంపిక చేశారు. సోదరి అంజలి, సో॥ ప్రమోద్‌లు వలంటీర్ బృందంతో కలసి ఈ అంశాలను తెలియజేసే రూపకాలు, ఆటలు, విజ్ఞాన ప్రయోగాలను చేపట్టారు. రెండవ రోజున క్రమశిక్షణఅంశంమీద దృష్టి సారించి వివిధ కార్యక్రమాల ద్వారా దానిని వివరించారు. శారీరక దారుఢ్యం ఆవశ్యకత కోసం వారికి యోగ గూర్చి విశదీకరించారు.

### జఓరా

జైన్ యువత గ్రూప్ వారి ఆధ్వర్యంలో జరిగిన 9 రోజుల రెసిడెన్షియల్ క్యాంప్‌లో భాగంగా ఇండోర్‌లో 12-13 తేదీలలో VBSE ఒక కార్యక్రమాన్ని



నిర్వహించింది.

క్యాంప్ చివరి రెండు రోజులలో పది మంది సోదరీ సోదరుల వాలంటీర్ బృందం ఈ కార్యక్రమాన్ని అయిదు సెషన్లుగా విభజించి, ప్రేమ, మర్యాద, భావవ్యక్తీకరణ, వినే కుశలత, సహకారం, మరియు పంచుకునే గుణం అనే అయిదు విలువలపై దృష్టి సారించారు. విలువలను మరో మూడు అంశాల ఆధారంగా కూడా చర్చించారు – తనను తాను గౌరవించుకోవడంలో విలువల పాత్ర, తన చుట్టూ ఉన్న పరిస్థితుల విషయంలో విలువలకుండే సంబంధం, ఆయన (భగవంతుని) పట్ల విలువలకుండే సంబంధం.

ఈ కార్యక్రమంలో 13-16 వయస్సు గల పిల్లలు 40 మంది పాల్గొన్నారువి. సోదరి యామినీ రావేర్కర్, సో॥ రాజేష్ రావేర్కర్లు మొదటి సెషన్ అంతా ప్రయోగాలు, ఉదాహరణలతో నింపి నిర్వహించారు. విలువలు తమను వికాసం వైపు, తేలికతనం వైపు, ఉల్లాసం వైపు తీసుకువెళ్ళాయని పిల్లలు ఆనందించారు.

మనం చేసే పనులు శరీరం చెప్పిన దాని కనుగుణంగా ఉండటమే ఆరోగ్యం అన్న అవగాహన, సరైన వైఖరులూ, వైఫల్యం విజయానికి మెట్టనీ, మితాన్ని పాటించే అలవాటును చేసుకోవటం, పెద్ద వారిని గౌరవించటం, భావవ్యక్తీకరణ, సహకారం, ఇతరులను పట్టించుకోవడం, పంచుకోవడం వంటి వాటిని

ప్రయోగాత్మకంగా చెప్పిన కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. సో॥ శేఖర్ శర్మ, సోదరి ప్రీతీ శర్మ, సోదరి వినిత రావేర్కర్ కథలు, చిన్న చిన్న రూపకాలు, వైజ్ఞానిక ప్రయోగాలు మొదలైన వాటి సహాయంతో పై అంశాలను వివరించారు. ఈ సమావేశం ఎన్నో నవ్వులతోనూ, కన్నీళ్ళతోనూ కూడి ఉండి అందరికీ సందేశాన్ని అందజేయగలిగింది.

మూడవ సమావేశం భగవంతుని తెలుసుకోగలిగే విలువలపై దృష్టి సారించింది. మనలో ఉన్న ఆయన పట్ల గల ప్రేమనూ, గౌరవాన్నీ, తోటి వారిని ప్రేమించటం లోనూ, మన్నించటంలోనూ, మానవ వనరులను గౌరవిస్తూ సక్రమంగా వాడటంలోనూ ప్రతిబింబించాలి. చివరిగా పాల్గొన్నవారిని నాలుగు భాగాలుగా విభజించి వారిని కొన్ని అంశాలపై తమతమ భావాలను తెలుపమని కోరారు. ఈ సదస్సును సో॥ వినోద్ సాథే, సో॥ శ్రీరాం ద్రావిడ్, సో॥ రాజేష్‌లు నిర్వహించారు.

పిల్లలను తమ జీవితాలలో తాము రావాలనుకునే మార్పుల లిస్టును వ్రాయమని కోరగా, వాళ్ళు వ్రాసినవి చిన్నచిన్నవే అయినా అవి ఎంతో ఆచరణీయమైనవి. పిల్లల ప్రతిస్పందన వాలంటీర్లను ఆనందంతో ముంచెత్తింది. మాస్టర్ VBSE ద్వారా అందచేసిన విశాల దృక్పథమూ, తేలికగా మలచగలిగే వీలున్న స్వభావమూ, దివ్యత్వమూ, ఇవన్నీ పిల్లల హృదయాలను స్పృశించాయి.

ముగింపు సదస్సులో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, మరి పట్టణంలోని ఇతర సంఘ సేవకులనుఆహ్వానించారు. సో॥ రాజేష్ ఈ కార్యక్రమంలో మన మిషన్ గురించి ఒక చిన్న ప్రజంటేషన్ ఇచ్చారు.

## నూతన కాంతి కేంద్రాలు

### కాసర్గోడ్, కేరళ

2010, 2 మే న కసర్గాడ్ ఆశ్రమ ప్రారంభోత్సవం జరిగింది. 2007 జనవరిలో ఈ కేంద్రం నెలకొల్పటం జరిగింది. కాసర్గోడ్ పట్టణానికి దాదాపు ఇరవై కి.మీ. దూరంలో బేలా అనే గ్రామంలో ఈ ఆశ్రమం ఉంది. కంటి ఆస్పత్రి ఉద్యోగులు అధికశాతం అభ్యాసీలుగా ఉన్న కంటి ఆసుపత్రి మధ్యలో ఈ ధ్యానమందిరం ఉంది.

సో॥టి.వి. కున్హికణ్ణన్ (CIC, పయ్యనూర్) 7:30 గం॥లకు సత్సంగం నిర్వహించగా సుమారు 60 మంది హాజరయ్యారు. ఆ తరువాత ఆయన లాంఛనంగా ఆశ్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు, ఉద్యోగులచే ప్రదర్శించబడిన కార్యక్రమాలు, అతిథుల ప్రసంగాలు కొనసాగాయి.

సో॥ కున్హికణ్ణన్ ఆధ్యాత్మికతా, భౌతికతకూ నడుమ సమతుల్యతలకు ఈ ఆశ్రమం ఉదాహరణగా నిలుస్తుందనే విషయాన్ని నొక్కి చెప్పారు. హాస్పిటల్ ఛైర్మన్ సో॥ నీలకంఠన్ జీవితాన్ని సక్రమంగా జీవించటం గురించి, పరిశుభ్రత, వాతావరణం పట్ల నైతికతల ప్రాధాన్యత గూర్చి మాట్లాడారు. నాగపూర్ అదనపు ఇన్‌కంటాక్స్ ఆఫీసర్, IRS, సో॥ జయశంకర్ మానవజీవితంలో సేవ ప్రాధాన్యతపై మాట్లాడారు. డైరెక్టర్ సో॥ ఉమేష్, ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ మరియు ప్రిసెప్టర్, డాక్టర్ సో॥ సునీల్, మెడికల్ అడ్వైజర్ సో॥ డాక్టర్ కె. నారాయణన్, సేవనా ట్రేడర్స్ ఛైర్మన్ శ్రీ ఫిలిపోస్ కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. ఇది జరుగుతున్నంతసేపూ అంతటా మాస్టర్ కృప అందరిపై కురుస్తూనే ఉంది.






### తితోడి, సౌరాష్ట్ర

ప్రియతమ గురువర్యుల కృపచే గత 2, 3 మాసాలుగా, సౌరాష్ట్ర ప్రాంతమంతటా ముఖ్యంగా జాంనగర్ నుండి ఖంబాలియా వరకూ మిషన్ కార్యకలాపాలు చురుకుగా కొనసాగుతున్నాయి. జూన్ 13న సో॥ రాజేష్ అగ్రవాల్, గుజరాత్ ZIC ఖంబాలియా సమీపంలోని తితోడికి విచ్చేసారు. అప్పుడు అక్కడ సాధనను క్రమబద్ధంగా చేసుకునే అభ్యాసీలు కేవలం ఏడుగురు మాత్రమే ఉండేవారు. మిగిలిన అభ్యాసీలను క్రమబద్ధం చేయతలచి అందరినీ కలవమని అభ్యాసీలను కోరడం జరిగింది. మాస్టర్ దయ వల్ల ఇరవై మంది అభ్యాసీలు ఆదివారం సత్సంగానికి రాసాగారు. ఖంబాలియా CIC సో॥ భివని పటేల్, గుజరాత్ ZIC, స్థానిక అభ్యాసీలు 25మంది సమక్షంలో నూతన ధ్యానమందిరాన్ని ప్రారంభించారు. తితోడి సౌరాష్ట్రలో ఒక చిన్న గ్రామం. గత మూడు సంవత్సరాల నుండి మిషన్ కేంద్రంగా ఉంది. ఈ గ్రామ జనాభా సుమారు 2500.

### ప్రపంచ పర్యావరణదినం సందర్భంగా చెట్లు నాటే కార్యక్రమం, జామ్‌నగర్, గుజరాత్

జూన్ 5 ప్రపంచ పర్యావరణదినం సందర్భంగా జాంనగర్ మెడికల్ కాలేజ్‌లో చదువుతున్న యువ అభ్యాసీలు చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జాంనగర్ CIC సో॥ సచిన్ వ్యాస్, ఇతర అభ్యాసీల సమక్షంలో వారు చెట్లు నాటారు.

జాంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు – శ్రీమతి హర్షిదా పాండ్య, వి. సహారా మక్వానా మరియు సోదరి సాగోయాలను ఆహ్వానించారు. ఈ సందర్భాన్ని ప్రోత్సహించడానికి 40 మందికి పైగా పిల్లలు, వారి తల్లిదండ్రులతో సహా వచ్చారు.







# అభ్యాసి శిక్షణా కార్యక్రమములు

## గ్వాలియర్



మాస్టర్‌గారి కృపతో గ్వాలియర్ కేంద్రం మే 14-17 తేదీలలో ఈ ఏ.టి.పి. కార్యక్రమాన్ని జరుపగా గ్వాలియర్, సమీప సెంటర్ల అభ్యాసీలు 31 మంది హాజరయ్యారు.

మే 14న శిక్షణ నభ్యసించేవారు వ్యక్తిగత సిట్టింగులు తీసుకుని సంసిద్ధంగా ఉన్నారు. సాయంత్రం సత్సంగం 7:00లకు, స్వాగతోపన్యాసం తరువాత, ఈ శిక్షణా కార్యక్రమం ఉద్దేశ్యాన్ని, మార్గదర్శ సూత్రాలను, చూపే ఒక నాటికను ప్రదర్శించారు.

మే 15న లక్ష్యం ఏర్పరచుకోవలసిన ప్రాముఖ్యత, ధ్యానము-సత్సంగములపై ఉపన్యాసాలు మొదటి సదస్సులో ఉన్నాయి. ఈ అంశాలపై విభాగాల వారీగా చర్చలు, ప్రశ్నోత్తరాలు జరిగాయి. రెండవ సదస్సులో నిర్మలీకరణ, డైరీ వ్రాయడం లాంటి అంశాలపై ఉపన్యాసాలు, విభాగాల వారీగా చర్చలు, ప్రశ్నోత్తరాలు జరిగాయి. మూడవ సదస్సులో దశ నియమాలపై ఒక ప్రసంగం, మరియు ముఖాముఖి కార్యక్రమం జరిగాయి. దీనిలో దశ నియమాల్లో మూడు తీసుకోవడం జరిగింది.

మే 16 మొదటి సమావేశం కొనసాగిస్తూ ముందు రోజు సమావేశపు అంశాలతో ప్రారంభించి మిగిలిన ఏడు నియమాలను చర్చించడమైనది. మొదటి సమావేశంలో ప్రార్థన, నిరంతర స్మరణలపై ప్రసంగాలు, విభాగాల వారీగా చర్చలు, ప్రశ్నోత్తరాలు జరిగాయి. మూడవ సమావేశంలో ప్రేమ, కృతజ్ఞతలపై ఒక ప్రసంగాన్ని చేర్చారు.

అన్ని రోజుల్లోనూ ఉదయం 4 గంటలకు ఉదయం ధ్యానంతో ప్రారంభమై, ఆత్మావలోకనం, మిషన్ సాహిత్య పఠనం, నిశ్శబ్దత, సాయంకాలం వ్యక్తిగత సిట్టింగ్లు, నిర్మలీకరణ, విశ్వప్రార్థన మరియు భజనలతో ముగిసేవి.

## ఢిల్లీ

ఎ.టి.పి. లెవల్ 1, మే 23, 2001, ఢిల్లీ ఆర్.కె. పురం ఆశ్రమంలో జరుపగా 36 మంది ఢిల్లీ, గుడ్గావ్ సెంటర్ల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సో॥ గ్యాన్ సరీన్ ఈ కార్యక్రమాన్ని అందించారు. ఆదివారం ఉదయం సత్సంగ్ తరువాత 9:30 గం॥లకు ప్రారంభమై మధ్యాహ్నం 2:30గం॥ల వరకూ ఇది కొనసాగింది.

అతి తక్కువ సమయంలో సహజ మార్గాన్ని విస్తృత అవగాహనను కలిగించేలా ఇది ఉపయుక్తంగా ఉన్నదని పాల్గొన్నవారందరూ దీనిని ఎంతో చక్కగా స్వీకరించారు. ప్రజంటేషన్ రూపకల్పనను కూడా అందరూ అభినందించారు.

## మిర్జాపూర్

ఎ.టి.పి. కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా మిర్జాపూర్‌లో సో॥ శ్యాంజీ మెహరోత్రా కృషి ఫలితంగా జూన్ 6న ప్రిసెప్టర్ సో॥ సురేష్ కుమార్ త్రిపాఠి



ఇంట్లో నిర్వహించగా, మిర్జాపూర్ సెంటర్ అభ్యాసీలు 32 మంది హాజరై ఆధ్యాత్మిక లబ్ధిని పొందారు. లక్నోకు చెందిన సోదరి అంజూ శ్రీవాత్సవ, సో॥ సులభ్ సోని ఈ కార్యక్రమానికి ముఖ్యసూత్రధారులుగా వ్యవహరించారు. యూత్ విభాగం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని, సహజ మార్గానికి కొత్తవారికి పద్ధతి పట్ల, అది పనిచేయు విధానం పట్ల ఆసక్తితో ఉత్సాహాన్ని చూపుతున్న శిక్షణలో ఉన్నవారి అవసరాలకు అనుగుణంగా వ్యవహరించారు.

సాధన, నిర్మలీకరణ, నిరంతర స్మరణ అంశాలపై అభ్యాసీలు ప్రత్యేక దృష్టిని పెట్టేలా చేసి, ఆత్మ పరిశీలనకు సహాయపడే విధానంలోని ప్రతీ అంశంపై వారి స్పష్టత కొరకు ప్రత్యేక చర్చలు జరిగాయి.

## నూతన అభ్యాసీలకు కార్యక్రమం, ఇండోర్, ఎం.పి.

మే 23 ఆదివారం నూతన అభ్యాసీలకు ఒక కార్యక్రమాన్ని ఇండోర్ సెంటర్ వారు ఏర్పాటు చేశారు. 25 మంది నూతన అభ్యాసీలు హాజరయ్యారు. పాల్గొన్నవారిని వర్గాలుగా చేసి ఒక ప్రిసెప్టర్/అధ్యాపకులు ప్రతీ విభాగానికి నాయకత్వం వహించారు. ఇక్కడ గమనించిన సామాన్యంగా ఎదురయ్యే సమస్య ఏమిటంటే అభ్యాసీలు స్వీకరించే ముందుగానే సాధనలోని వివిధ అంగాల సూక్ష్మాలను తెలుసుకోవాలనుకుంటున్నారు. సదస్సు చివరకు ఆచరణలో కూడా అదే భావన కనిపించింది. ధ్యానం, నిర్మలీకరణలపై ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. దశ నియమాల అవగాహనకు ప్రాముఖ్యతనిచ్చిన, వాటిపై చర్చలు జరిపారు. అన్నింటికన్నా చివరిది కానీ ప్రధానమైనదీ అయిన ప్రియతమ గురుదేవుల సహాయాన్ని కూడా పాల్గొన్నవారితో పంచుకోవడం జరిగింది.

## సాధనపై వర్క్‌షాప్, టెంకాశి, తమిళనాడు

సహజ మార్గ సాధనపై ఒక వర్క్‌షాప్‌ను, తమిషనాడులోని తిరువవేళి జిల్లాలోని టెంకాశిలో జూన్ 13న నిర్వహించారు. టెంకాశి చిన్న సెంటరయినా పులియంగుడి నుండి 6 మందితో కలిపి మొత్తం 21 మంది పాల్గొన్నారు. అభ్యాసీలను నాలుగు విభాగాలుగా చేసి ప్రతీ ఒక్క భాగానికి సాధన ప్రాతిపదికగా ఆధ్యాత్మికత తెలిసేటట్లుగా ఒక అంశాన్ని ఇవ్వడం జరిగింది. ముగింపుకు అభ్యాసీలందరూ సదస్సు అంతటా మాస్టర్‌గారి అంతులేని కృపలో మునిగి ఉన్నట్లుగా అనుభూతి చెందారు. బాబూజీ మహరాజ్ విస్పర్స్‌లో చెప్పినట్లుగా ఆనందం కృపను ఆకర్షిస్తుంది అనడానికి ఇది ఒక ఉదాహరణ. అభ్యాసీలందరినీ ఈ వర్క్‌షాప్ ఆలోచించేలా ప్రేరేపించింది.

## జూలై 24 ఉత్సవ ఏర్పాట్లు, లక్నో





జూలై 24 మాస్టర్ 84వ జన్మదినోత్సవ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. విశాలమైన లక్నో ఆశ్రమం నిర్మాణం కార్యక్రమాలతో తీరికలేకుండా ఉంది. వసతికై టెంట్లు, వంటశాల, ఇతరత్రా అన్ని నిర్మాణాలూ జరుగుతున్నాయి. ఒక క్రొత్త ధ్యానమందిర నిర్మాణం కొనసాగుతుంది. రోడ్ల నిర్మాణపనుల చివరి రూపుకు వచ్చాయి. క్రొత్త డార్మిటరీ విభాగం దాదాపుగా పూర్తి అయ్యింది. క్రొత్తగా నిర్మించిన ఒక పెద్ద ప్రవేశ ద్వారం ఆశ్రమానికి ఆకర్షణీయతను చేకూర్చింది. అభ్యాసీలు అధిక సంఖ్యలో రానున్నారనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృతమైన నిర్మాణ మరియు అభివృద్ధి కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. నిర్ధారిత సమయానికి ముందే పనులు పూర్తి చేయాలని వలంటీర్ బృందాలు నిరంతరంగా రాత్రింబవళ్ళు పనిచేస్తున్నాయి.

## ప్రథమ వార్షికోత్సవాలు
## చిక్కానాయకన హల్లి, కర్ణాటక

కర్ణాటకలోని చిక్కానాయకన హళ్ళి, హులియార్ కేంద్రాలు తమ ప్రథమ వార్షికోత్సవాలను జూన్ 13, 2010న జరుపుకున్నాయి. చిక్కనాయకన హళ్ళిలో అభ్యాసీలు 35 మంది, హులియార్లో 20 మంది ఉన్నారు. స్థానిక అభ్యాసీలు ఈ సందర్భంగా ఒక రోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టుమ్కూర్, టిప్టూర్, సి.యన్. హళ్ళి, హులియార్ మొదలైన సెంటర్ల నుండి సుమారు 70 మంది అభ్యాసీలు సి.యన్. హళ్ళి కేంద్రంలో కలిసారు. సహజ మార్గము ఒక జీవన విధానం అనే అంశాన్ని ఈ సందర్భంగా తీసుకున్నారు. ఇందులో సాధనలోని వివిధ అంశాలకు ప్రాధాన్యతనివ్వడం జరిగింది. క్రొత్తగా సాధనను మొదలుపెట్టిన వారు తమతమ అనుభవాలను అందరితో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం సాయంకాలం సత్సంగంతో ముగిసినది. అభ్యాసీలందరూ ప్రియతమ గురువర్యుల స్మరణలో తమ తమ కేంద్రాలకు తరలివెళ్ళారు.

## గెట్-టుగెదర్, చిక్కగుళూర్, కర్ణాటక



ఏప్రిల్ 8న చిక్కగుళూర్ అభ్యాసీలు సుమారు 40 మందిని ప్రిసెప్టర్ సో॥ ఆర్.ఎస్. సత్యనారాయణ, తమ గృహంలో ఏర్పాటుచేసిన గెట్-టుగెదర్లో కలుసుకున్నారు. విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్ లోని ఒక సందేశాన్ని కన్నడ భాషలోకి అనువాదం చేసి చదివి వినిపించారు. భోజనానంతరం సోదరి నాగరత్న, సో॥ రామచంద్ర, సో॥ దినేష్, సోదరి రాజమ్మలు నిరంతర స్మరణ, క్రమబద్ధమైన సాధన, తమ జీవితాల్లో ఏ విధంగా సహాయపడనదీ తెలుపుతూ తమ అనుభవాలను గూర్చి మాట్లాడారు. కేంద్రం అభివృద్ధికి అందరూ తమతమ సూచనలను తెలపడంతో ఈ గెట్-టుగెదర్ కార్యక్రమం ముగిసింది. సాయంకాలం 6 గంటలకి ఈ కార్యక్రమం ముగిసేటప్పటికి సమయం ఎలా గడిచిందో ఎవ్వరికీ తెలియలేదు.

## స్పోర్ట్స్ డే – వడోదరా, గుజరాత్

వడోదరా వాలంటీర్లు అభ్యాసీల పిల్లలకు మే 30, 2010న స్పోర్ట్స్‌డే నిర్వహించారు. 3-15 సం॥ల వయస్సు గల 25-30 మంది పిల్లలకు సత్సంగ్ సమయంలో లాన్లల్లో నిర్వహించారు. వారి వారి వయస్సుల ఆధారంగా విభజించారు. మూడు సంవత్సరాల వయస్సు వారికి పొటాటో రేస్, 5-10 సంవత్సరాల వయస్సు వారికి వంద మీటర్ల పరుగు పందెం, 10 సంవత్సరాల వయస్సు పై నున్న వారికి లెమన్ అండ్ స్పూన్, రక్-సాక్ రేస్‌లను నిర్వహించారు. పిల్లలందరూ ఆటలన్నింటిని ఎంతో ఇష్టంగా ఆడారు. కలిసుండే ఆనందాన్ని, వినోదాన్నీ, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తి పిల్లలందరిలో కలిగింది. తల్లిదండ్రులు, అలాగే వాలంటీర్లు అందరూ ఈ కార్యక్రమాన్ని ఆనందించారు.





శ్రీ రామ చంద్ర మిషన్®

కాంతి కేంద్రం

"నువ్వే ప్రయోగానివి, నువ్వే ప్రయోగం చేసేవాడివి, ఆ ప్రయోగ ఫలితం కూడా నువ్వే. మాస్టర్ పట్ల గాని, మిషన్ పట్ల గాని, నిబద్ధతను ఏర్పరచుకుంటున్నా వనుకుంటే, అది నీ మూర్ఖత్వమే. అటువంటి నిబద్ధత ఏమీ లేదు, అది ఎప్పటికీ నీ పట్ల నీకున్న నిబద్ధతే. ఇది గుర్తుంచుకున్నవారెవరైనా భవిష్యత్తులో తెలివిగా వ్యవహరిస్తారు. ఇది గుర్తుంచుకోకపోతే మూర్ఖంగా ప్రవర్తిస్తారు. ఇది చెప్పటానికి చాలా విచారిస్తున్నాను, అటువంటి వారికి భవిష్యత్తు లేనట్లే."

## గౌహతి ఆశ్రమం

అస్సాం అనే ఈశాన్య రాష్ట్రానికి గౌహతి, ప్రధాన పట్టణం. బాబూజీ విచ్చేసిన టిన్సుకియా ఆశ్రమం పూర్వంనుండి ఉంది. అయితే ఈ ఆశ్రమం ఈ మధ్యకాలంలో అభివృద్ధి చెందింది.

ఫిబ్రవరి 10–12, 1993లో మాస్టర్‌గారికి స్వాగతం పలికే అవకాశం గౌహతి ఆశ్రమానికి లభించింది. ఆ సమయంలో సత్సంగాలు, వివిధ సమావేశాలు కల్యాణ్ భవన్‌లో జరిగేవి. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో పనిచేస్తున్న తన మామయ్య శ్రీ భద్రన్ అస్సాంలో ఉన్నప్పుడు తన చిన్నతనంలో ఇక్కడకు వచ్చేవారనీ, మైళ్ళ దూరం నడుస్తూ, గుర్రాలు, ఏనుగులు ఎక్కి స్వారీ చేసేవారమనీ, అస్సాం తనకు క్రొత్త కాదని మాస్టర్ పదే పదే చెప్పారు. అస్సాం అంతా అడవి ప్రాంతంగా పెద్ద నదితో ఉండేదని వారు ఎంతో ప్రియంగా గుర్తు తెచ్చుకున్నారు. తన యుక్త వయస్సులో ప్రపంచంలో తాను తిరిగిన అన్ని ప్రదేశాల్లోనూ బాబూజీ పని విస్తృతంగా జరుగుతోందనీ, అస్సాంకు ఏమి మినహాయింపు లేదనీ అన్నారు. మాస్టర్‌గారికి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడానికి స్థానికులను మిషన్‌లో చేర్చడానికి బయటి సెంటర్ల నుండి వచ్చిన అభ్యాసీలను స్థానిక భాషను నేర్చుకోవాలని అన్నారు.

6500 చదరపు అడుగుల చిన్న భూమిలో కొంత విరాళంతోనూ, మిగిలినది 1998లో స్థానిక సెంటర్ కొనడం జరిగింది. దీనిపైన వెదురుతోనూ, గడ్డితోనూ అందమైన కుటీరం తాత్కాలికంగా నిర్మించారు. అంతకు పూర్వం మైత్రి మందిర్‌లోని అనాథ శరణాలయంలో సత్సంగాలు జరిగేవి.

2009లో చిన్నదైన ఒక శాశ్వత కట్టడాన్ని నిర్మించగా ఆశ్రమంలో ఆదివారం క్రమం తప్పక వచ్చే సుమారు 100 మంది అభ్యాసీలకు సౌకర్యంగా కూర్చునే వీలు కల 1600 అడుగుల వైశాల్యం గల ధ్యానమందిరమూ, మాస్టర్‌గారికి అన్ని సదుపాయాలతో ఒక గదీ, ఒక పెద్ద వంటగదీ, పిల్లల సెంటర్, కేర్ టేకర్ గదీ, అతిథులకు ఒక గది, మూడు పక్కలా అందమైన తోట ఉన్నాయి.

జోనల్ స్థాయిలో మిషన్ ఉత్సవాలకు, అభ్యాసీ శిక్షణా కార్యక్రమాలకు, ఈ ఆశ్రమాన్ని ఉపయోగించుటకు ఇది ఉన్న ప్రాంతం చాలా అనుకూలంగా ఉంది. మిషన్ కార్యనిర్వాహకులు కొందరు అస్సాంకు విచ్చేసిన వారిలో, సో॥ యు.ఎస్. బాజ్పాయిగారు 2009లో అస్సాం ఈశాన్య ప్రాంతాలన్నింటా విస్తృతంగా పర్యటించారు. 2007లో సోదరి సీతాకుంచిత పాదం అస్సాంఈశాన్య ప్రాంతాలకు ఒక VBSE వర్క్‌షాప్‌ను నిర్వహించారు. సో॥ ఎ.పి. దొర్రై గౌహతి రిఫైనరీలో 2008లో ధ్యాన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రస్తుతం ఉన్న ఆశ్రమం ఇప్పుడున్న అభ్యాసీలకు సరిపోయినప్పటికీ, భవిష్యత్తులో మిషన్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకుని, అస్సాం జోనల్ ఆశ్రమాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని 2009లో విమానాశ్రయానికి దగ్గరగా పెద్ద భూమిని కొన్నారు. ఆమోదం పొందిన జోనల్ ఆశ్రమ స్థలంలో హౌసింగ్ సొసైటీకి మాస్టర్ ప్రేమతో సహజపురం సొసైటీ అని పేరు పెట్టారు.

జోనల్ ఆశ్రమం వాస్తవరూపం దాల్చడానికి ఎంతో దూరం వెళ్ళవలసి ఉంది. ఈ బృహత్కార్యంలో స్థానిక అభ్యాసీలు వేగంగా విజయాన్ని సాధించాలని మేము కోరుకుంటున్నాము.










**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.